بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 29.09.2023 (Telugu)**

# బదర్ యుద్ధం గురించి దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రలోని చరిత్రాత్మక సంఘటనల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 29.09.2023 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ - أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ ○ بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ ○ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ ○ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ ○ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ○ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రవచించిరి.

బదర్ యుద్ధం తర్వాతి సంఘటనల ప్రస్తావన జరుగుతుండెను. ఈ సంఘటనలతో ఒక వైపు మనకు దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర, జీవిత సంఘటనల గురించి కూడ తెలియగా మరో వైపు కొన్ని చరిత్రాత్మక విషయములు కూడ మనకు తెలుస్తుంటాయి. మరికొన్ని తప్పుడు కథనముల గురించి కూడ అవగాహన కలుగుతుంది. వాటి ద్వారా ఇతరులకు ఇస్లాం గురించి తప్పుడు భావన కలిగినది. తద్వారా ఇస్లాం వ్యతిరేకులు ఇస్లాంను నిందించుటకు లబ్ది పొందుతున్నారు. కఠిన భావికులైన ముస్లింలు తమ లక్ష్యములను నెరవేర్చుకొనుటలో సఫలమగుతున్నారు.

నేడు నేను ప్రస్తావించనున్న సంఘటనలలో మొదటి సంఘటన ఉమైర్ బిన్ వహబ్ గురించి గలదు. అతడు యుద్ధం తర్వాత తన మరియు అన్యారాధకుల ఓటమికి ప్రతీకారము తీర్చుకొనుటకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చాలని మక్కా నుండి మదీనాకు వచ్చెను. కాని అక్కడ అల్లాహ్ తఆలా నిర్ణయం మరో రకంగా పని చేసె, వారిని ఇస్లాం స్వీకరించేలా అనుగ్రహించెను.

దీని వివరములలో ఇట్లు వ్రాసి ఉంది. బదర్ ఖైదీలలో వహబ్ బిన్ ఉమైర్ కూడ ఉండెను. అతని తండ్రి ఉమైర్ అనగా ఉమైర్ ఖురైష్ వాస్తవానికి ఖురైష్ నాయకులలో ఒకడు. హతీమ్‌లో ఒకసారి సఫ్వాన్ బిన్ ఉమయ్యహ్ వద్ద ఉమైర్ బిన్ వహబ్ కూర్చొని ఉండెను. బదర్‌లో ఓటమి, ఖురైష్ నాయకుల హత్య గురించి మాట్లాడుతుండిరి. ఉమైర్ ఇట్లనెను. నాపై ఒక వ్యక్తి ఋణం లేకున్నచో, నా తర్వాత నా భార్యా పిల్లల చింత లేకున్నచో నేను ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హత్య చేయుదును. నా కుమారుడు వారి చేతిలో ఉన్నందున నేనక్కడికి వెళ్లుటకు మంచి కారణమున్నది. ఈ విషయము వినగానే సప్వాన్ ఈ రెండు విషయముల బాధ్యత స్వీకరించి, నువ్వు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హత్య చేయమని అనెను. నీకు నాకు మధ్య జరిగిన ఈ విషయమును తన వద్ద రహస్యముగా పెట్టుకొనుమని ఉమైర్ చెప్పెను. సఫ్వాన్ వాగ్దానము చేసెను. ఉమైర్ తన ఖడ్గమును మంచిగా నూరించి, దానిని విషములో ముంచెను. అనంతరం మక్కా నుండి బయలు దేరి మదీనాకు చేరుకొనెను. మదీనాకు చేరుకున్న తర్వాత మస్జిద్ నబ్వీ వద్ద తన ఒంటెను కట్టి వేసెను. ఈ దైవ

శత్రువుడు తప్పకుండా ఏదో దురుద్దేశంతో వచ్చాడని హ(జ్రత్ ఉమర్ (రజి) చెప్పిరి. హ(జ్రత్ ఉమర్ (రజి) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హాజరై ఉమైర్ బిన్ వహబ్ నగ్న ఖడ్గముతో వచ్చాడని వేడుకొనిరి. అతణ్ణి నా వద్దకు తీసుకొని రండని వారు (స.అ.స.) తెలుపగా హ(జ్రత్ ఉమర్ (రజి) అతణ్ణి వారి (స.అ.స.) వద్దకు తీసుకొచ్చిరి.

ఉమైర్ మూర్ఖత్వ కాలము మాదిరిగా వారికి (స.అ.స.)కు సలాం చేసెను. వారు (స.అ.స.) ఇట్లనిరి. ఓ ఉమైర్! మీ ఈ మూర్ఖత్వ కాలపు సలాం కంటే ఉత్తమ సలాం అల్లాహ్ నేర్పించాడు. ఉమైర్ తన సమస్యను తెలుపుతు మీ వద్ద ఖైదీగా ఉన్న నా కుమారుని కొరకు నేను వచ్చానని వివరించెను. దైవ ప్రవక్త (స.అ.స.) ఇట్లడిగిరి. అటులైనచో ఈ ఖడ్గ మెందుకు? రెండవ సారి కూడ నేను నా ఖైదీ గురించి చర్చించడానికి వచ్చానని అతడు బదులిచ్చెను. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇది నిజం కాదు. వాస్తవానికి నువ్వు, సఫ్వాన్ బిన్ ఉమయ్యహ్ హతీమ్‌లో కూర్చొని బద్ర్ హతుల గురించి మాట్లాడుకొంటుండిరి. ఇలా తెలిపిన తర్వాత వారిద్దరి మధ్య జరిగిన సంభాషణను మొత్తం చెప్పిరి. ఇదంతా విని ఉమైర్ ఆశ్చర్యానికి గురయ్యెను. తక్షణమే ఇస్లాం స్వీకరించెను. ఉమైర్ ఇట్లు చెప్పెను. మేమిద్దరం చర్చించుకుంటున్నప్పుడు అక్కడ మూడవ వ్యక్తి లేకుండెను. కావున మీకు సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం అల్లాహ్ తప్ప మరెవ్వరు చెప్పలేదు. అనంతరం ఉమైర్ మక్కాకు తిరిగి వెళ్ళుటకు, మక్కా ప్రజలకు ఇస్లాం ఆహ్వానము అందించుటకు మహా ప్రపక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో అనుమతి కోరెను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతించిరి.

బద్ర్ బాధను మర్చిపోయే విధమైన శుభవార్త త్వరలోనే నేను మీకు చెప్తానని అటు సఫ్వాన్ మక్కాలో ప్రతి ఒక్కరికి చెప్తూ తిరుగుతుండెను. వచ్చే ప్రతి ఒక్కరిని అతడు ఉమైర్ చర్యల గురించి అడుగుతుండెను. తుదకు ఒక రోజు అతనికి ఉమైర్ ఇస్లాం స్వీకరించిన సమాచారము అందెను. ఉమైర్ మక్కా చేరుకున్నప్పుడు అతడు నేరుగా తన ఇంటికి వెళ్ళి, కుటుంబ సభ్యులకు ఇస్లాం ఆహ్వానము అందించెను. అనంతరం సఫ్వాన్ వద్దకు చేరుకొని ఇస్లాం సత్యము గురించి తెలిపెను. ఉమైర్ మాటలకు సఫ్వాన్ ఎలాంటి సమాధానం ఇవ్వలేదు, వారి వైపు దృష్టి కూడ సారించలేదు.

బద్ర్ తర్వాత కొందరు ప్రజలు ఇస్లాం స్వీకరించినను దాంబికత్వము కలిగి ఉండిరి. వారిలో అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ కూడ ఉండెను. ఇతడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం రాక ముందు ఔస్, ఖ(జ్రజ్ తెగల సంయుక్త నాయకునిగా నియమించబడుతుండెను. కాని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చిన తర్వాత ఇది కార్యరూపం దాల్చ లేదు. కావున అతడు ఇస్లాంకు వ్యతిరేకంగా రహస్య కుట్రలు పన్నుతుండెను.

బద్ర్ నుండి తిరిగి వచ్చిన తర్వాత బనూ సులైమ్, ఘత్ఫాన్ ప్రజలు మదీనాపై దాడి చేయుటకు సన్నాహాలు చేసుకుంటున్నారని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాచారమందెను. ఈ సమాచారం అందగానే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బనూ సులైమ్, ఘత్ఫాన్ ప్రజల వైపు బయలు దేరిరి. 300 అనుచరులను తమ వెంట తీసుకొని వారు స.అ.స. బయలు దేరిరి. ముస్లింలు అకస్మాత్తుగా బయలు దేరిన విషయము బనూ సులైమ్, ఘత్ఫాన్ ప్రజలకు తెలియగా వారు భయభ్రాంతులకు గురైనందున పారిపోయి పర్వతముల పైకి చేరుకొని దాక్కొనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి

వసల్లం, గౌ॥ అనుచరులు కొన్ని రోజులు అక్కడ విడిది చేసిరి. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు పోటీగా రావడానికి ఎవరు సాహసించలేదు. వీరు యుద్ధం చేయు సంకల్పముతో వచ్చి యుండిరి. కావున ఆ కాలపు ఆచారము మేరకు వారి ధనమును వశపరచుకొనుట సముచితమే. ఒక కథనము ప్రకారం ఈ యుద్ధంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు శత్రువు యుద్ధ ధనములో 500 ఒంటెలు లభించెను. ఈ యుద్ధం కొరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 15 రోజులు మదీనా నుండి బయట ఉండిరి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వలస తర్వాత హిజ్రి రెండవ సం॥ షవ్వాల్‌లో అల్లాహ్ తఆలా ఆదేశం మేరకు ముస్లింలు మొదటి ఈదుల్ ఫిత్ర్ జరుపుకొనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు పండుగల గురించి అనుచరులతో ఇట్లనిరి. ఈ రోజులలో ఎవరు ఉపవాసం ఉండ కూడదు, తినవలెను, త్రాగవలెను, సంతోషించవలెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు పండుగలలో మదీనా తూర్పు వైపు గల ఈద్‌గాహ్‌కు వెళ్లేవారు.

హజ్రత్ సాహిబ్‌జాద మిర్జా బషీర్ అహ్మద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి.

ఇస్లాం పండుగలు గొప్ప వైభవము కలిగి ఉన్నాయి. వీటి ద్వారా ఇస్లాం వాస్తవికత మంచిగా తెలుస్తుంది. ముస్లిం ప్రతి పనిని దైవ స్మరణతో ఎలా జోడించదలచెనో స్పష్టంగా తెలుస్తుంది.

బద్ర్ యుద్ధం తర్వాత ఉహద్ యుద్ధం కంటే ముందు రెండు అనుమానాస్పద సంఘటనల ప్రస్తావన లభిస్తుంది. వీటిని కొద్ది గొప్ప పరిశీలించినా ఇవి కల్పితమని స్పష్టంగా అర్థమవుతుంది.

మొదటి సంఘటన అస్మా బిన్తె మర్వాన్ అయిన ఒక యూదురాలి హత్య గురించి గలదు. అనగా ఆమె హత్య చేయబడెనని అంటారు. దీని వివరణలో ఇట్లు వ్రాసి ఉంది. హజ్రత్ ఉమైర్ బిన్ అది అంధులైన ఒక అనుచరులు. రమజాన్ 2 హిజ్రి చివరి రోజులలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉమైర్ బిన్ అదీ (రజి)ని అస్మా బిన్తె మర్వాన్ వద్దకు పంపిరి. ఆమె యూదురాలైన ఒక మహిళ. ఆమె వద్దకు ఎందుకు పంపారనగా ఆమె ఇస్లాంను దూషించేదని, వారి స.అ.స.కు వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టేదని, పద్యములను చదివేదని అంటారు. హజ్రత్ ఉమైర్ (రజి) రాత్రి చీకటిలో ఆమె ఇంట్లోకి ప్రవేశించిరి. ఆ స్త్రీ చుట్టు ఆమె పిల్లలు నిద్రిస్తుండెను. ఆమె తన ఒక చంటిపాపకు పాలు త్రాపిస్తుండెను. ఉమైర్ (రజి) ఆమె యదపై ఖడ్గము పెట్టి ఆమెను హతమార్చెను. ఉమైర్ తిరిగి వచ్చి ఫజ్ర్ నమాజ్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక చదివిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించగా తాను అస్మా బిన్తె మర్వాన్‌ను హత్య చేశానని తెలిపిరి.

మరొక కథనం మేరకు ఉమైర్ బిన్ అది అస్మా బిన్తె మర్వాన్‌ను హత్య చేసిరి. వారి గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో ఇట్లనిరి. అల్లాహ్, అతని ప్రవక్తకు సహకరించిన వ్యక్తిని చూడాలంటే ఉమైర్ బిన్ అదీని చూడండి. ఇస్తీఆబ్‌లో ఉమైర్ బిన్ అదీ పరిస్థితుల గురించి ఇట్లు వ్రాసి ఉంది. వారు తన సోదరిని కూడ హత్య చేసిరి. ఎందుకనగా ఆమె మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించేది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. చరిత్ర, జీవిత చరిత్రల కొన్ని పుస్తకములలో ఈ సంఘటన లభిస్తుంది. కాని సహా సిత్తతో పాటు నమ్మదగ్గ ఏ హదీస్ పుస్తకాలలో దీని ప్రస్తావన లేదు. వాస్తవమేమనగా

తర్వాతి కాలంలో ప్రజలు ఇటువంటి అసత్య, కల్పిత సంఘటనలను తమ పుస్తకాలలో వ్రాయడమే కాకుండా ప్రవక్తుత్వమును అవమానించు శిక్ష కోవలో ప్రస్తావించారు.

నేటి ముల్లాలు ఇటువంటి సంఘటలను ప్రస్తావించి ప్రవక్తుత్వమును అవమానించినచో హత్య చేయాలని నిదర్శనములిస్తారు. వాస్తవానికి ప్రవక్తుత్వ అవమానము కొరకు ఇస్లాంలో ఎలాంటి శిక్ష లేదు. ఇటువంటి సంఘటనలు వాస్తవ విరుద్ధమైనవి. ఉదా॥ ఈ హదీస్‌ను పరిశీలన దృష్టితో చదివినచో ఇది సనద్ (కథకుల చరిత్ర) పరంగా బలహీనమైదని తెలుస్తుంది. దీనిని మౌజూ (కల్పితం) అని కూడ అనబడెను. దీని ఒక కథకుడు ముహమ్మద్ బిన్ ఉమర్ వాఖ్ది అసత్యుడు. ఈ కథనము దరాయత్ అనగా భావం గురించి కూడ అనేక ప్రశ్నలు ఉత్పన్నమైతాయి. ఉదా॥ అనుచరులు అంధులైనను ఆ మహిళ ఇంటికి ఒంటరిగా ఎలా చేరుకున్నారు? ఆ స్త్రీని రాత్రి చీకటిలో ఎలా గుర్తు పట్టారు? చేతితో పట్టుకొని గుర్తు పట్టారంటే ఎందుకు ఒక్కరికి కూడ మేలుక రాలేదు? పట్టుకొని ఆ మహిళ చంటిపాపకు పాలు త్రాసిస్తుందని కూడ తెలుసుకున్నారు. మరొక విషయమేమనగా చావును కండ్లారా చూస్తున్నా ఒక అంధుని నుండి తప్పించుకొనుటకు ఆ మహిళ ఎందుకు ప్రతి ఘటించలేదు. స్త్రీకి కండ్లుండెను. అయినను ఆమె అల్లరి చేయలేదు, ప్రతిఘటించలేదు. ఆ స్త్రీ కుటుంబ సభ్యులు అక్కడ నిద్రిస్తుండిరి. ఎవరికి తెలియలేదు. అన్నిటి కంటే పెద్ద విషయమేమనగా సాధారణంగా అంధులు మాటలతో గుర్తు పట్టుతారు. అంధులైన అనుచరునికి ఎలాంటి మాటలు వినపడకున్నా ఆ మహిళ అస్మా బిన్తె మర్వాన్ అని ఎలా తెలిసింది. మరొక కథనంలో ఇట్లు గలదు. ఆ స్త్రీ ఖర్జూరములు తీసుకొనడానికి లోపలికి వెళ్లి ఖర్జూరములు తీసుకొనుటకు వంగినప్పుడు ఆమెను హత్య చేసిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇంతే కాకుండా అధిక కథనంలలో స్త్రీ పేరు, హంతకుని పేరు, హత్యా సమయం, హత్య చేసిన పద్ధతి గురించి అనేక విభేదాలు గలవు. అవి ఈ సంఘటన కల్పితమని, అసత్యమని రుజువు చేస్తున్నవి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. కఠినత్వమును కోరు ముల్లా ఇటువంటి సంఘటనలకు ప్రాధాన్యతనిచ్చి ఇస్లాం అందమైన బోధనను ఆరోపణలకు గురి చేసెను. ఈ ముల్లా ప్రస్తుతం ఇటువంటి కల్పిత సంఘటనలను చూపిస్తు అహ్మదీయులకు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలను రెచ్చగొట్టుతున్నారు.

రెండవ సంఘటన కూడ దీనిని పోలి ఉన్నది. దానిని తర్వాత ప్రస్తావింతును. ఇన్షాఅల్లాహ్.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*